నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12



సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాలలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు



-లోపలి పేజీల్లో..

## నేడు జిల్లాకు

# అపర భగీరథుడు

- సంగారెడ్డి, అందోల్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అభ్యర్థుల పిలుపు
- సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

**అపర భగీరథుడు, బీఆర్ఎస్ అధినేత** ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సంగారెడ్డి జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అందోల్, సంగారెడ్డిలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొంటారు. అందోల్ మండల పరిధిలోని డాకూర్ సమీపంలో, సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సభలకు సంబంధించి గులాబీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌తో పాటు కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, రాహుల్‌కిరణ్, సంగారెడ్డిలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌తో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, ముఖ్యనాయకులతో కలిసి ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల్లోని మండలాల నుంచి ప్రజలు పెద్దఎత్తున సభకు హాజరుకానున్నారు.

**- సంగారెడ్డి/అందోల్, నవంబర్ 26**

# నర్సాపూర్‌కు ఐటీహబ్ తెస్తా..



నర్సాపూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి తదితరులు

- నర్సాపూర్‌ను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలుపుతాం
- నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపిస్తాం
- వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు
- కాంగ్రెస్ కరెంట్ కావాలా? బీఆర్ఎస్ కరెంట్ కావాలా.. రైతులు తేల్చుకోవాలి
- జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానన్న మోదీ హామీ ఏమైంది?
- రైతుబంధు కౌలుకిస్తే రైతుకివ్వరట, రైతుకిస్తే కౌలు రైతుకివ్వరట
- నర్సాపూర్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరాలి
- రోడ్ షోలో మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

8



నర్సాపూర్ కేటీఆర్ రోడ్ షోకు భారీగా హాజరైన జనం

**నర్సాపూర్ నియోజకవర్గంలో ఐటీహబ్** ఏర్పాటు చేస్తామని, పరిశ్రమలను తెస్తామని, ఈ ప్రాంతాన్ని రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మారుస్తామని ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆదివారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు నియోజకవర్గంలోని 8 మండలాల ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని చాముండేశ్వరి గార్డెన్ నుంచి ప్రధాన రోడ్డు గుండా నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చే మూడుగంటల కరెంటు కావాలా.. కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటు కావాలో తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలన్నారు. కరెంటు ఉంటే కాంగ్రెస్ ఉండదు.. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదని ఎద్దేవా చేశారు. సునీతాలక్ష్మారెడ్డికి 50వేల మెజార్టీ ఖాయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు గుంజుకునేది కాదని, భూములు పంచే ప్రభుత్వమని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చారు. **- నర్సాపూర్/శివ్వంపేట, నవంబర్ 26**

## రైతుబంధుపై కాంగ్రెస్ కుట్ర

- రైతుబంధుపై తలోమాట మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు
- కాంగ్రెస్ తీరుపై రైతులు, రైతు సంఘాలు ఆగ్రహం
- రైతుబంధు భూ యజమాని, కౌలురైతు ఇద్దరిలో ఒక్కరికేఅని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్పష్టం
- రేవంత్‌పై మండిపడుతున్న కర్షకలోకం
- రైతులకు అండగా బీఆర్ఎస్ సర్కారు
- నేడో, రేపో రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయం
- సంబురపడుతున్న అన్నదాతలు
- రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అంటూ కితాబు

12



హోంమంత్రి మహమూద్ అలీకి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న స్ట్రీట్‌చిల్డ్రన్ ఫౌండేషన్ బాధ్యులు, అభ్యర్థి భూపాల్‌రెడ్డి

## సీఎం కేసీఆర్‌తోనే
# మైనార్టీల అభ్యున్నతి

- ఇమామ్, మౌజమ్‌ల గౌరవభృతి రూ.10 వేలకు పెంచుతాం
- మైనార్టీల సంక్షేమానికి రూ.2,300 కోట్ల బడ్జెట్
- 204 మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు
- కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేయొద్దు
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- హోంమంత్రి మహమూద్ అలీ
- నారాయణఖేడ్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం
- భారీగా తరలివచ్చిన ముస్లింలు

11